
26 గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల



● ఎగువ నుంచి 3,48,235 క్యూసెక్కుల వరద రాక 7

చేనేతను ప్రోత్సహించాలి

● యాదాద్రిజిల్లాలో ప్రపంచస్థాయి ప్రముఖులు ఉండటం గర్వకారణం ● గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



కలెక్టరేట్‌లో చర్చాగోష్ఠిలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

యాదాద్రి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): చేనేత వస్త్రా లను, ఆ కళను కాపాడుతున్న కార్మికులను ప్రోత్సహించాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు, జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక ఆలయాలతో పాటు వివిధరంగాల్లో రాష్ట్రంలో ప్రముఖంగా అవార్డులు పొందిన జిల్లాగా యాదాద్రిభువనగిరి వెలుగొందుతుందని కొనియాడారు. వివిధరంగాల్లో జిల్లా వాసులు అవార్డులు పొందడం అభినందనీయమన్నారు. ఉపాధిహామీ పథకం కింద రాష్ట్రంలోనే అత్యధికంగా కూలీలకు పని కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు. చేనేత సంస్కృతి చాలా గొప్పదని, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే కళాకారులు జిల్లాలో ఉండటం గర్వకారణమని వారి సేవలను కొనియాడారు.

ప్రముఖులకు గవర్నర్ సన్మానం...

స్వాతంత్ర్య సమరయోధులు మన్నె గోపాల్‌రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు కూరెళ్ల విఠలాచర్య, కేతావత్ సోమ్లానాయక్‌లను గవర్నర్ వారి వద్దకు వచ్చి శాలువాతో సత్కరించారు. వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన జిల్లాకు అవార్డు గ్రహీతలను అభినందించారు. వారు కృషి రంగాల్లో సాధించిన ఫలితాలను గవర్నర్ ప్రత్యేకం అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతోన్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. జిల్లాకు విచ్చేసిన గవర్నర్‌కు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు జెండగే, అదనపు కలెక్టర్లు బెన్ షాలోమ్, గంగాధర్, డీసీపీ రాజేశ్‌చంద్ర స్వాగతం పలికారు.

గవర్నర్‌తో చర్చా గోష్ఠిలో పాల్గొన్న వారిలో..

కలెక్టరేట్‌లో గవర్నర్ చర్చా గోష్ఠిలో పాల్గొన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్, గజం అంజయ్య, చింతకింది మల్లేశం, డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, కేతావత్ సోమ్లానాయక్, సంత్ కబీర్ అవార్డు గ్రహీత జెల్లా వెంకటేశం, కేంద్రసాహిత్య అకాడమీ గ్రహీత ఆచార్య ఎన్.గోపి, భువనగిరి కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత డాక్టర్ గడ్డం మోహన్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ యువ పురస్కార గ్రహీత తిరునగరి శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నిఖిలేశ్వర్, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ పురస్కార్ గ్రహీత రామోజు హరగోపాల్, పర్వతారోహకురాలు పడమటి అన్వితారెడ్డి, భువనగిరి స్వతంత్ర సమర యోధులు మన్నె గోపాల్‌రెడ్డి, నంది అవార్డు గ్రహీత ఎండీ అబ్దుల్, జాతీయ ఉత్తమ సినీగేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ, రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట పురస్కార గ్రహీతలు అభినయ శ్రీనివాస్, కడారి శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజు, శరత్‌చంద్ర, ఛటోపాధ్యాయ జాతీయ పురస్కార గ్రహీత డాక్టర్ షేక్ అబ్దుల్ ఘని, కొండా లక్ష్మణ్‌బాపూజీ అవార్డు గ్రహీత డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం పురస్కార గ్రహీత లింగంపల్లి రామచంద్ర ఉన్నారు.

ఆలయాల్లో గవర్నర్ ప్రత్యేక పూజలు...

గవర్నర్ ఆలేరు మండలం కొలనుపాకలోని జైనమందిరాన్ని, సోమేశ్వరాలయం, భువనగిరిలోని స్వర్ణగిరిలోని వెంకటేశ్వరుని ఆలయాలను దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



ఆలేరు మండలం కొలనుపాకలో సోమేశ్వరాలయంలో పూజల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్

పేరుకే టూటౌన్

సూర్యాపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత అటు అర్జీదారులను, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తోంది. పట్టణాభివృద్ధి వేగంగా జరుగుతున్న క్రమంలో ఐదేళ్ల కిందట టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ప్రత్యేకంగా స్టేషన్‌ను ఏర్పాటు చేయకపోవడం, ఎస్‌ఐని మాత్రమే నియమించడం తక్కువ సిబ్బందితో సరిపెట్టడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఈ స్టేషన్ పరిధిలో నేరాల సంఖ్య గణనీయంగా ఉండటంతో ప్రస్తుతం టూటౌన్‌లో కొనసాగుతున్న వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లోని సిబ్బందిపై పనిభారం పెరిగింది. దీంతో ఇక్కడి సిబ్బంది మండలాల్లోని పోలీస్‌స్టేషన్లకు బదిలీపై వెళ్లేందుకే ఆసక్తి చూపిస్తున్నారు.

\- సూర్యాపేట క్రైం



వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కే టూటౌన్ బోర్డు

● అంతా వన్‌టౌన్‌లో నిర్వహణ ● ఇద్దరు ఎస్‌ఐలతో పాటు కొంతమందే సిబ్బంది ● వన్‌టౌన్ సిబ్బందిపై పనిఒత్తిడి

పట్టణాభివృద్ధికి తగ్గట్టుగానే సూర్యాపేటలో నేరాల సంఖ్య పెరుగుతోంది. హైదరాబాద్-విజయవాడ నగరాలకు మధ్యలో సూర్యాపేట ఉండడంతో వీఐపీల పర్యటనలు, ప్రమాదాలు నిత్యం ఉంటుంటాయి. దీంతో పట్టణంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు ఆవశ్యకత ఏర్పడింది. 17ఏళ్లుగా రాజకీయ పార్టీలు, పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు టూటౌన్ ఏర్పాటుకోసం పలుమార్లు గతంలో ప్రభుత్వాలకు, రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు విన్నవించారు. అయితే జిల్లా కేంద్రంగా సూర్యాపేట ఏర్పడిన తర్వాత మంత్రి జగదీ‌ష్‌రెడ్డి చొరవతో టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరిస్తూ ఐదేళ్ల కిందట గెజిట్ విడుదల చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రత్యేకంగా టూటౌన్ స్టేషన్‌ను మాత్రం ఏర్పాటుచేయలేదు.

ఉన్న సిబ్బందిపై పనిఒత్తిడి

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లోనే టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను కూడా నిర్వహిస్తున్నారు. పేరుకు మాత్రం టూటౌన్ పోలీస్‌స్టేషన్ బోర్డు మాత్రం ఏర్పాటుచేశారు. స్టేషన్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.అదేవిధంగా ఎస్‌హెచ్‌వో ఇన్‌స్పెక్టర్‌ను కాకుండా ఎస్‌ఐని నియమించారు. దీంతో పాటు సిబ్బంది కేటాయింపు తక్కువగా ఉంది. ఉన్న సిబ్బంది విధులు నిర్వహించలేకపోతున్నారు. వన్‌టౌన్ స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ఎస్‌ఐలతో పాటు పలువురు ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు కలిపి 70మంది వరకు మంజూరు చేశారు. అదేవిధంగా టూటౌన్‌కు మాత్రం ఇద్దరు ఎస్‌ఐలు, నలుగురు ఏఎస్‌ఐలు,నలుగరు హెడ్‌కానిస్టేబుళ్లు 22మంది కానిస్టేబుళ్లను మాత్రమే మంజూరు చేసింది. కానీ సిబ్బందిని కేటాయించలేదు. కాగా రెండు పోలీస్‌స్టేషన్లలో కలిపి అధికారులు సంఖ్యకనుగుణంగా ఉన్నప్పటికీ సిబ్బంది మాత్రం 40మంది మాత్రమే ఉన్నారు. మంజూరైన సంఖ్య ప్రకారం సిబ్బంది కేటాయింపులు జరిగినా శాంతిభద్రతల పరిరక్షణ ఇబ్బంది లేకుండా ఉండేది. కాగా టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌ను ఎస్‌హెచ్‌వోగా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు నివేదికలు పంపినా ఇంకా మార్పు జరగలేదు. ప్రస్తుతం సూర్యాపేట పట్టణ పరిధి పెరగడంతో ఖచ్చితంగా సూర్యాపేటలో వన్‌టౌన్, టూటౌన్ స్టేషన్లను ఇన్‌స్పెక్టర్లు ఎస్‌హెచ్‌వోలుగా ఉండాల్సి ఉంది. అదేవిధంగా అందుకు సరిపడా సిబ్బందిని కూడా నియమించాల్సి ఉంది. ఇదిలా ఉండగా ప్రతీ ఏడాది వన్‌టౌన్‌లో 600కు పైగా, టూటౌన్‌లో 700కు పైగా వివిధ రకాల కేసులు నమోదవుతున్నాయి.

ఇతర విధులకు సిబ్బంది

సూర్యాపేట వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్లకు కేటాయించిన సిబ్బందిలో కొంతమంది ఇతర విధులు నిర్వహించాల్సి వస్తోంది. ముఖ్యంగా కోర్టు విధులు, స్టేషన్ రైటర్లు, వాహనాల డ్రైవర్లు, అధికారుల గన్‌మెన్లు, సమన్లు అందజేసే విధులకు కేటాయించారు. దీంతో ఉన్న సిబ్బంది స్టేషన్ విధులు, పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నారు. గతంలో సూర్యాపేటలో రాత్రి వేళ గస్తీ కోసం తక్కువగా 10 ప్రాంతాల వరకు సిబ్బందిని కేటాయించే వారు. కానీ ఇప్పుడు రెండు ప్రాంతాలకు కూడా గస్తీ నిర్వహించడానికి సిబ్బంది కొరత ఏర్పడింది. ఉన్న సిబ్బందితో అన్నిరకాల విధులు నిర్వహిస్తుండడంతో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనిభారంతో మండల పోలీస్‌స్టేషన్లకు బదిలీలు చేయించుకుంటున్నారు.

టూటౌన్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం



సూర్యాపేట పట్టణంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. స్టేషన్‌లో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి.

\- మేక నాగేశ్వర్‌రావు, అదనపు ఎస్పీ

స్థానిక సంస్థల ఎన్నికలకు
సమాయత్తం కావాలి



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట(కలెక్టరేట్), ఆగస్టు 29: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్నివిధాలా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పీ పార్థసారధి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో పాటు ఇతర అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేస్తామన్నారు. ముందుగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు,ఆ తర్వాత మునిసిపల్ ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలు సున్నితత్వంతో కూడుకున్నవన్నారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే పూర్తిచేయాలన్నారు. సెప్టెంబరు 6న ముసాయిదా ఓటరు జాబితాను వెలువరించి అభ్యంతరాలను స్వీకరించి 21న తుది ఓటరు జాబితాను విడుదల చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ముందుగానే సరి చూసుకోవాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఓటర్ల సంఖ్య దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవో వేణుమాధవ్, జడ్పీ సీఈవో అప్పారావు, డీఎల్‌పీవో యాదగిరి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ధ్యాన్‌చంద్ పుట్టినరోజు సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవాల్లో మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత, జిల్లా యువజన క్రీడల అధికారి రామచంద్రరావు, డీఈవో అశోక్, సంక్షేమ అధికారులు శంకర్, జగదీశ్వర్‌రెడ్డి, లత, శ్యామ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ

చిలుకూరు : స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తనిఖీచేశారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతుని పలకరించి, ఆయన సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో గిరిబాబు, తహసీల్దార్ ధ్రువకుమార్, డీటీ కరుణశ్రీ, సిబ్బంది ఉన్నారు

మంత్రి పర్యటనపై కలెక్టర్ సమీక్ష

మేళ్లచెర్వు : చింతలపాలెం మండలంలో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటన సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, మండల పరిషత్ నూతన కార్యాలయాల భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపన ఏర్పాట్లు, హెలిప్యాడ్ స్థల పరిశీలన కృష్ణాపురం నుంచి పీఆర్ సిమెంట్ వరకు నిర్మించే రోడ్డు స్థలాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎస్‌ఐ సైదిరెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ రమేష్, ఏఈ సతీష్, ఎంపీడీవో భూపాల్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే అంటువ్యాధుల నివారణ

మునగాల రూరల్, ఆగస్టు 29 : సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన సందర్శించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. దోమల పుట్టకుండా, కుట్టకుండా నీటినిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజల్లో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై చైతన్యం తెస్తున్నట్లు తెలిపారు. తాడువాయి గ్రామంలో డెంగీ, జ్వర పీడితులను పరామర్శించారు. వీధులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి మోతీలాల్, సబ్‌యూనిట్ అధికారి సముద్రాల సురేందర్, రాజు, పల్లె దవాఖానా వైద్యాధికారి వైష్ణవి, ఎంపీవో శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి, కీటక జనిత నివారణ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ, ఏఎన్‌ఎంలు సుచరిత, మమత, ఆశా కార్యకర్తలు కలమ్మ, మయూరి పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్‌కుమార్

మహిళలకు స్వేచ్ఛా వాతావరణం ఉండాలి

కోదాడ రూరల్, ఆగస్టు 29 : మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం ఉండాలని, అందుకు పోలీసులు కృషి చేయాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో కోదాడ సబ్ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించి, మాట్లాడారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలన్నారు. పట్టణ మహిళలకు భద్రత కల్పించడంలో భాగంగా షీటీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. పోలీస్ శాఖకు అభినందనలు తెలిపారు. ఈవ్‌టీజింగ్‌ను సమర్థంగా అణిచివేయాలన్నారు. ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట కేంద్రంగా షీ టీమ్స్ పనిచేస్తాయన్నారు. మెరుగైన భద్రత కల్పించడం, ఈవ్‌టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్‌డివిజన్‌లో కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇబ్బందులపై మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుల కోసం 8712686056 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. అదేవిధంగా డయల్-100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రమీల, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐలు రజితారెడ్డి, రాము, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్‌ఐలు, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



షీటీమ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు మృతి 7

యాదగిరీశుడికి లక్ష పుష్పార్చన

భువనగిరి అర్బన్, ఆగస్టు 28: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తులను వివిధ పుష్పమాలికలు, పట్టువస్త్రాలు, బంగారు, వైజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకస్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సహస్రనామా పఠనాలు, వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమన రీతిలో గంట



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పాటు పూజ పర్వం కొనసాగింది. ఆలయంలో కణ్ణన్ తిరునక్షత్రోత్సవాల్లో భాగంగా సాయంత్రం ఉట్లోత్సవం ఉదయం గోశాలలో గోపూజలు వేదమంత్ర పఠనాల నడువ అర్చకస్వాములు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిన ఉట్లోత్సవంలో తూర్పురాజగోపురం నుంచి స్వామి అమ్మవార్ల సేవ రాగా ఎదురుగా భక్తులు ఉట్టి కొట్టారు. ఆలయ ఈవో భాస్కర్‌రావు ప్రారంభించారు. అంతకు ముందు ప్రధానార్చకుడు నల్లం థీగల్ లక్ష్మీనరసింహ చార్యులు వేద మంత్రోచ్ఛరణలు ఆస్థాన విద్వాంసుల నడుమ ప్రత్యేక వేదికపై స్వామిఅమ్మవార్లను అధిష్ఠింపజేసి హారతి ఇచ్చారు. అదేవిధంగా ఉదయం మల్లాపురం గోశాలలో గోపూజలో ఈవో ఏ. భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నరసింహమూర్తి, డీఈవో భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి క్రిష్ణ, పర్యవేక్షకుడు రామరావు పాల్గొన్నారు. శ్రావణ మాసంలో చివరి శుక్రవారం ఉచిత వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. మూడు రోజులుగా ఆలయ అధికారులు ఉచిత వ్రతాలపై ప్రచారం చేపట్టగా సుమారు 200మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. కొండకింద వ్రత మండపంలో శుక్రవారం జరిగే వ్రతాలు భక్తులు పాల్గొని అమ్మవారి మొక్కుల తీర్చుకోవాలని కోరారు.

శాస్త్రోక్తంగా నిత్య పూజలు

స్వామివారి ఆలయంలో నిత్య కైంకర్యాలు పాంచారాత్రగమశాస్త్ర రీతిలో వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించి ఆచార్యులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేదమ్రం పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణమండపంలో అధిష్ఠింపజేసి విశ్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులను అర్చకులు స్వామివారి శేషవస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ముందుగా సుదర్శన శతక పఠనంతో హోమం పూజలు నిర్వహించారు. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వ రస్వామికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 40,12,733 ఆదాయం సమకూరిందని ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

వచ్చేనెల 1న ఖోఖో జిల్లా జట్ల ఎంపిక

దామరచర్ల, ఆగస్టు 29: ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ ఖోఖో బాలబాలికల జట్ల ఎంపికను వచ్చే నెల 1వ తేదీన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులను జిల్లా ఖోఖో సంఘం బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఖోఖో కోచ్‌లు ఎంపికలో పాల్గొనాలన్నారు. క్రీడాకారులు తమ వయసు ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు పత్రాలతో హాజరు కావాలని అన్నారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబరు 13, 14, 15వ తేదీల్లో ఖమ్మం జిల్లా కల్లూరులో జరిగే 34వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. వివరాలకు నాతి కృష్ణమూర్తి 9866368843, ఎస్.నాగేశ్వర్‌రావు 6300085314, డి.స్వాతి 9912754498 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అనుమానాస్పదస్థితిలో వివాహిత ఆత్మహత్య

దేవరకొండ, ఆగస్టు 29: అనుమానాస్పద స్థితిలో వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. ఎస్‌ఐ వేమిరెడ్డి నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జాల రజిత(30) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త దుర్గయ్య పశువులను కాసేందుకు వెళ్లాడు. రజిత ఇద్దరు పిల్లలు బుధవారం పోచంపల్లి గ్రామంలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లారు. రజిత తమ్ముడు రమేష్ పిల్లలను తీసుకొని గురువారం ముల్కలపల్లికి వచ్చాడు. అప్పటికే రజిత రాగా ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రజిత మృతిపై గ్రామానికి చెందిన జాల రాములుపై అనుమానం ఉన్నట్లు భర్త దుర్గయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడు..

దేవరకొండ, ఆగస్టు 29: ఉరి వేసుకొని యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని కట్టవారిగూడెంలో గురువారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ జుబేర్(25) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్య కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

నవదంపతుల అపహరణ

- పోలీసు వాహనం నుంచి తప్పించిన యువతి బంధువులు
- యువకుడికి ప్రాణహాని ఉందని బంధువుల ఆందోళన

చౌటుప్పల్ రూరల్, ఆగస్టు 29: ప్రేమ వివాహం చేసుకొని పోలీసుల బందోబస్తుతో ఇంటికి వెళ్తున్న ప్రేమజంటను గురువారం రాత్రి సినీ ఫక్కీలో యువతి బంధువులు అపహరించారు. వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తాళ్లసింగారం గ్రామానికి చెందిన యువకుడు, రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి ఇటీవలే దేవాలయంలో పెళ్లిచేసుకున్నారు. పెళ్లికి ఇరువురి కుటుంబసభ్యులు అంగీకరించలేదు. గురువారం ప్రేమజంట పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు ఇరువురి కుటుంబసభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినా యువతి తరుపు కుటుంబసభ్యులు అంగీకరించలేదు. తాను తన భర్తతోనే ఉంటానని యువతి చెప్పింది. తమకు ప్రాణహాని ఉందని పోలీసులు తమకు రక్షణ కల్పించి ఇంటికి పంపించాలని నవ దంపతులు పోలీసులను కోరారు. ఆ దంపతులను పోలీసులు రాత్రి పెట్రోలింగ్ వాహనంలో ప్రియుడి ఇంటికి పంపిస్తుండగా సినీ ఫక్కీలో యువతి బంధువులు మార్గమధ్యలో పోలీసు వాహనాన్ని అడ్డుకుని, ప్రేమ జంటను అపహరించారు. గ్రామానికి వచ్చిన పోలీసు వాహనాన్ని తాళ్లసింగారం గ్రామస్థులు, యువకుడి బంధువులు అడ్డుకున్నారు. మీ సమక్షంలో ఉన్న ప్రేమజంటను ఎలా వదిలివేశారని, తమ కుమారుడిని వాళ్లు చంపివేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత నచ్చచెప్పినా వినిపించుకోకుండా ఆందోళన కొనసాగించారు. ఈ విషయంపై సీఐ మన్మధరావును ప్రశ్నించగా యువకుడు క్షేమంగానే ఉన్నాడని తెలిపారు. ఆ యువతి తన తల్లితండ్రుల సమక్షంలో ఉందని పేర్కొన్నారు. యువతి కుటుంబసభ్యులపై కేసు నమోదు చేస్తామని చెప్పారు.

పోలీసుల అదుపులో అనుమానితుడు..?

కట్టంగూర్, ఆగస్టు 29: పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ఓ వ్యక్తి నుంచి 12తులాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా కట్టంగూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసిన వివరాలిలా ఉన్నాయి. కట్టంగూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లగొండ క్రాస్ రోడ్డు సమీపంలో పోలీసులు రోజు మాదిరిగానే వాహనాల్లో పెట్రోలింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఓ గుడి వద్ద ముగ్గురు అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించారు. పోలీసు పెట్రోలింగ్ వాహనాన్ని గమనించిన ఇద్దరు పారిపోగా ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. పట్టుబడిన వ్యక్తిని విచారించే క్రమంలో అతని వద్ద సుమారు 12తులాల బంగారం ఉన్నట్లు గుర్తించారని సమాచారం. ఆ వ్యక్తులు ఎవరు..? ఎక్కడి నుంచి వచ్చారు..? ఎందుకు వచ్చారు..? బంగా రం ఎక్కడిది అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. దీనిపై ఎస్‌ఐ శ్రీనును వివరణ కోరగా సరైన సమాచారం లేదని విచారిస్తున్నామని చెప్పారు.

సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉన్నా..

పంటలకు నీరు వదలరా?

● అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై రైతుల రాస్తారోకో



అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

మాడ్గులపల్లి, ఆగస్టు 29: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉన్నా నీరు వదలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కుక్కడం, అబంగాపురం, ఐలాపురం, పూసలపాడు గ్రామాల రైతులు గురువారం మండలంలోని కుక్కడం గ్రామంలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదకాల్వ ద్వారా 50వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు 85 కిలోమీటర్ల మేరా కాల్వ నిర్మించినా నీరు కిందకు రాకపోవడంతో పెట్టిన పంటలకు నీరందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాధారం, బోరుబావుల మీద ఆధారపడి రైతులు పంటలు సాగు చేసినా వరదకాల్వ నీరు రాకపోవడంతో బోరుబావులు ఎండిపోతున్నాయన్నారు. వరదకాల్వ పెద్దవూర మండలం పుల్యాతండా నుంచి ప్రారంభమై హాలియా, నిడమనూరు, కనగల్, మాడ్గులపల్లి, వేములపల్లి మండలంలోని మొల్కపట్నం వరకు సాగునీటిని అందించడంతోపాటు చెరువులను నింపేందుకు నిర్మించారని, మాడ్గులపల్లి మండలంలోని కన్నెకల్ నుంచి నారాయణపురం, యాచారం, చెరుపల్లి, మాడ్గులపల్లి, కుక్కడం, తోపుచర్ల, మొల్కపట్నం వరకు 13వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కాల్వలు ఉన్నా నీరు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కిందకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న పోలీసులు రైతుల వద్దకు వచ్చి మాట్లాడారు. నీటిపారుదలశాఖ అధికారులతో మాట్లాడి నీటిని కిందకు పంపిస్తామని ఫోన్‌లో మాట్లాడడంతో రైతులు ఆందోళన విరమించారు. పావుగంట సేపు నిరసన వ్యక్తం చేయడంతో కిలో మీటర్ మేరా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

బోరు బావిలో పడి వ్యక్తి మృతి

అడ్డగూడూరు, ఆగస్టు 29: వ్యవసాయ బోరు బావిలో పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లోని లక్ష్మీదేవికాల్వలో గురువారం జరిగింది. ఎస్ఐ నాగరాజు, స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పర్రెపాటి సైదులు, లక్ష్మీ దంపతులు, కూమారుడు వెంకటేష్(27) కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మోటారు నీళ్లు పోయక పోవడంతో తండ్రి సైదులుతో కలిసి వెంకటేష్ గురువారం వ్యవసాయ బోరు బావి వద్దకు వెళ్లాడు. బావి మధ్యలో ఉన్న మోటారుకు కంట్రోల్ వాచర్ అమరుస్తుండగా వెంకటేష్ కాలు జారి బావిలో పడిపోయాడు. గమనించిన తండ్రి సైదులు కేకలు వేయడంతో చుట్టు పక్కల ఉన్న రైతులు అక్కడికి చేరుకొని తాళ్లసాయంతో బావిలోకి దిగారు. వెంకటేష్‌ను బయటికి తీసుకొచ్చారు. అప్పటికే ఆయన మృతిచెంది ఉన్నాడు. రైతులు పోలీసులకు సమాచారం సమాచారం ఇచ్చారు. ఎస్ఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. వెంటేష్ తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



వెంకటేష్ (ఫైల్)

స్నేహితులతో ఆడుకుంటూ..

కొండమల్లేపల్లి: స్నేహితులతో కలిసి ఆడుకుంటున్న క్రమంలో నీటి సంపులో పడి బాలుడు మృతిచెం దాడు. ఈ సంఘటన గురువారం రాత్రి నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలకేంద్రంలో జరిగిది. ఏపీ రాష్ట్రం కర్నూల్ జిల్లాకు చెందిన చాకలి వీరస్వామి-ఉమ దంపతులు బతుకు దెరువు కోసం మూడు సంవత్సరాల క్రితం మండలకేంద్రానికి వచ్చి తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఈశ్వర్(6) ఉన్నారు. గురువారం రాత్రి స్థానిక పాతూరిలో గల ఆంజనేయస్వామి ఆలయం సమీపం లో ఈశ్వర్ సేహితులతో ఆడుకుంటుండగా పక్కనే ఉన్న నీటిసంపులో పడ్డాడు. గమనించిన చిన్నారులు చుట్టుపక్కల వారికి చెప్ప డంతో వారు వెంటనే వచ్చి బాలుడిని సంపు నుంచి బయటకు తీశారు. చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపారు.



ఈశ్వర్(ఫైల్)

28 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మునగాల రూరల్, ఆగస్టు 29: సూర్యాపేట జిల్లా మునగాల మండల ప రిధిలోని వెంకట రాంపురంలో గురువారం తెల్లవారుజామున 28 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకా రం.. గ్రామశివారులోని కోళ్లఫారం పక్కన ఉన్న షెడ్డులో పీడీఎస్ బియ్యం బస్తా లు డంప్ చేసి ఉన్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు పోలీ సులు తని ఖీలు నిర్వహించారు. 64బస్తాల్లో 28క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన గుడిపూడి నగేష్ తక్కువ ధరకు రేషన్‌బియ్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించి వ్యాపారం చేస్తున్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

26 గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

● ఎగువ నుంచి 3,48,235 క్యూసెక్కుల వరద రాక

నాగార్జునసాగర్, కేతేపల్లి, మేళ్లచెర్వు, దామరచర్ల, ఆగస్టు 29: నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వరద రాక పెరగడంతో బుధవారం అర్ధరాత్రి నుంచి 22 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు గురువారం ఉదయం 9గంటలకు 24 క్రస్ట్ గేట్ల ద్వారా, 10గంటలకు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగిస్తున్నారు. సాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి 2,86,434 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 885అడుగులు కాగా, ప్రస్తుతం 884.80 అడుగులుగా(214.3633టీఎంసీలుగా) ఉంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు 10క్రస్ట్ గేట్లను 10అడుగుల మేరకు ఎత్తి 2,79,830 క్యూసెక్కుల నీటిని, కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 30,523 క్యూసెక్కుల నీటిని, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 37,882 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు మొత్తం 3,48,235 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 590 అడుగులు (312.0450టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,382 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 8280 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,461 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని, మొత్తం 26 క్రస్ట్ గేట్లల్లో 14 క్రస్ట్ గేట్లను 10అడుగుల మేరకు, 12 క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 3,07,382 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 3,55,910 నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి 3,48,235 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల ప్రాజెక్టు 14 గేట్లు ఎత్తివేత

తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరగడంతో 14 గేట్లను ఎత్తి 3,24,393 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు(45.77 టీఎంసీలు) కాగా, గురువారం సాయంత్రానికి 171.91అడుగులు (41 టీఎంసీలు)గా నమోదైంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2,75,393 క్యూసెక్కులుగా నమోదైంది. తెలంగాణ జలవిద్యుత్ కేంద్రం నుంచి నాలుగు యూనిట్ల ద్వారా 16వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ 102 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుండగా, మొత్తం ప్రాజెక్టు అవుట్‌ఫ్లో 3,40,393 క్యూసెక్కులుగా నమోదైంది. ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో కంటే ఔట్‌ఫ్లో అధికంగా నమోదైంది.

నిలకడగా మూసీ నీటిమట్టం

మూసీ ప్రాజెక్టుకు నీటిమట్టం 643.40అడుగుల వద్ద నిలకడగా కొనసాగుతోంది. వారం రోజుల పాటు ఎగువ నుంచి మోస్తరుగా ఉన్న ఇన్‌ఫ్లో రెండు రోజులుగా తగ్గింది. దీంతో మూసీ ప్రాజెక్టు నీటిమట్టంలో హెచ్చుతగ్గులు లేకుండా నిలకడగా కొనసాగుతోంది. ఎగువ మూసీ పరివాహక ప్రాంతాలో వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి వచ్చే ఇన్‌ఫ్లో 503క్యూసెక్కులుగా నమోదైంది. 645అడుగుల (4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం ఉన్న మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.40అడుగులు(4.04టీఎంసీ)గా ఉంది. మూసీ ఆయకట్టులో వానాకాలం పంటల సాగుకు ప్రాజెక్టు కుడి కాల్వకు 239.40క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 263.34 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తంగా మూసీ నుంచి 502.74 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.



నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

కొనసాగుతున్న నీటి విడుదల

ఎగువ నాగార్జునసాగర్ నుంచి పెద్దఎత్తున దిగువకు నీటిని విడుదల చేస్తుండడంతో గురువారం అడవిదేవులపల్లి మండలకేంద్రం శివారులోని టెయిల్ పాండ్ నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం నుంచి టెయిల్ పాండ్‌కు 3,35,843 క్యూసెక్కుల నీరు టెయిల్‌పాండ్‌కు వస్తోంది. దీంతో టెయిల్ పాండ్‌లోని 16గేట్లను 4మీటర్ల మేరా ఎత్తి 3,31,680 క్యూసెక్కుల నీటిని దిగువ పులిచింతలకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు మృతి

కేతేపల్లి, ఆగస్టు 29: నిద్ర మత్తు ఒకరి ప్రాణం తీసింది. కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో ఒకరు మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా పడ్డారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలకేంద్రంలో గురువారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన సొంటి కృష్ణసంతోష్ విజయవాడలో తన మేనత్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు తల్లిదండ్రులు దుర్గామల్లేష్ ప్రసాద్, శివనాగమల్లేశ్వరి(63), మేనత్తలు పామర్తి పార్వతి, గుడిపల్లి అలివేలమ్మలతో కలిసి గురువారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో కారులో హైదరాబాద్ నుంచి విజయవాడకు బయల్దేరారు. కారు ఉదయం ఆరు గంటల సమయంలో కేతేపల్లికి చేరేసరికి కారు నడుపుతున్న సొంటి కృష్ణను నిద్రమత్తు ఆవరించింది. దీంతో అదుపు తప్పిన కారు కేతేపల్లి డీపాల్ స్కూల్ వద్ద గల జంక్షన్‌లోకి దూసుకెళ్లి డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టింది. ప్రమాదధాటికి కారు ముందు ఎడమ చక్రం విరిగి దూరంగా పడింది. కారులోని ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో ముందు సీట్లలో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారు వెను సీటులో కూర్చున వారిలో సొంటి కృష్ణసంతోష్ తల్లి శివనాగమల్లేశ్వరి(63) ప్రమాద తీవ్రతకు భయాందోళనకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదంలో గాయపడిన దుర్గామల్లేష్ ప్రసాద్, పామర్తి పార్వతి, గుడిపల్లి అలివేలమ్మలను చికిత్స నిమిత్తం నకిరేకల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివతేజ వివరించారు.



తల్లి మృతదేహం వద్ద రోదిస్తున్న కృష్ణ

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

సంస్థాన్ నారాయణపురం: యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిగూడ మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన పందరి రాములు(59) తన మనవడి బారసాల కోసం బుధవారం మోపెడ్ వాహనంపై చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామానికి వచ్చాడు. గ్రామంలో ఇంటి దగ్గర నిర్మాణ పనులకు సంబంధించి కూలీలు వస్తారని గురువారం తెల్లవారుజామున తన మోపెడ్ వాహనంపై ఇంటికి బయలుదేరాడు. మండలంలోని గుడిమల్కాపురం గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వాహనాదారులు గుర్తించి పోలీసులకు సమచారం అందించారు. పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగన్ తెలిపారు.

పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్తూ..

పెద్దఅడిశర్లపల్లి: అక్క పెళ్లికార్డులు పంచడానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో సోదరుడి స్నేహితుడు మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిలోని చిలకమర్రి స్టేజీ సమీపంలో గురువారం జరిగింది. గుడిపల్లి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం పల్లెతండకు చెందిన కేతావత్ సంతోష్ అక్క అయిన అనూష పెళ్లి ఈ నెల 31న జరగాల్సి ఉంది. దీంతో పెళ్లి పత్రికలు పంచడానికి గురువారం రాత్రి సంతోష్ తన స్నేహితుడు నేనావత్ రాజేష్(19)ను వెంటబెట్టుకుని నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ పరిధిలోని నాగార్జునపేటతండాకు బైక్‌పై బయలుదేరారు. పెద్దఅడిశర్లపల్లి మండలం కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిలోని చిలకమర్రి స్టేజీ సమీపంలో స్పీడ్ బేకర్ల వద్ద రాగానే బైక్ అదుపుతప్పి గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొని వాహనం నడుపుతున్న నేనావత్ రాజేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన సంతోష్‌ను కొండమల్లేపల్లి నుంచి వస్తున్న గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. రాజేష్ మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీకొని బీఫార్మసీ విద్యార్థిని మృతి

గరిడేపల్లి: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఫార్మసీ విద్యార్థిని మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన పిడమర్తి స్రవంతి కోదాడలోని తేజ కళాశాలలో బీఫార్మసీ ఫైనలియర్ చదువుతోంది. పాలకవీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన తన బంధువైన బంక నాగరాజు బైక్‌పై స్రవంతిని ఎక్కించుకొని గుడుగుంట్లపాలెం గ్రామానికి కోదాడ నుంచి బయలుదేరారు. కోదాడ మిర్యాలగూడెం ప్రధాన రహదారిపై సాయంత్రం 4గంటల సమయంలో గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులోకి రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ డ్రైవర్ మద్యం మత్తులో నాగరాజు బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ వెనుకాల కూర్చున్న స్రవంతి(19) అక్కడికక్కడే మృతి చెందింది. నాగరాజుకు తీవ్ర గాయాలు కావడంతో 108లో హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. నాగరాజు కోదాడలోని ప్రైవేట్ హాస్టల్‌లో వార్డెన్‌గా పని చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపారు.

ట్రాక్టర్ ఎదురుగా రావడంతో..



చివ్వెంల: సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలకేంద్రం శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతె మండలం సిరికొండ గ్రామానికి చెందిన బోడపట్ల జానుగౌడ్ (42)ద్విచక్ర వాహనంపై సూర్యాపేట జిల్లాకేంద్రానికి వస్తున్నాడు. చివ్వెంల మండలకేంద్రం శివారులోని దీవెన కళాశాల సమీపంలో ట్రాక్టర్ ఎదురుగా వచ్చి ఢీకొంది. దీంతో జానుగౌడ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతిచెందాడు. జానుగౌడ్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భార్య చేతిలో భర్త హతం

నల్లగొండ క్రైం, ఆగస్టు 29: ప్రియుడి మోజులో భర్తను హత్య చేసిన సంఘటన నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుడి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ వన్‌టౌన్ స్టేషన్ పరిధిలోని ఏఆర్‌నగర్‌కు చెందిన ఓర్సు వెంకన్న(55) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన భార్య ఓర్సు మైసమ్మ వెలుగుపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. వారి ఏకాంతానికి అడ్డుగా వస్తున్న భర్తను హత్య చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. అందులో భాగంగా బుధవారం రాత్రి సమయంలో ఏఆర్‌నగర్‌లోని వారు నివాసం ఉండే ఇంట్లో ఇరువురు ఘర్షణ పడ్డారు. దీంతో వెంకన్నను బలంగా నెట్టివేయగా వెనకకు పడటంతో రాయి తగిలి తలకు గాయమైంది. ఇదే అదునుగా భావించిన వెంకన్న భార్య మైసమ్మ అతడి ఛాతిపై కూర్చొని బలంగా గొంతునులమడంతో ప్రాణాలు కోల్పోయాడు. వెంకన్న చనిపోయాడు అని నిర్ధారించుకున్న తర్వాతే మైసమ్మ అతడి ఛాతిపై నుంచి లేచి తన భర్త చనిపోయాడని నమ్మించే ప్రయత్నం చేసేందుకు కాలనీవాసుల వద్ద బోరున విలపించింది. మైసమ్మకు వెలుగుపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి వివాహేతర సంబంధం ఉన్నట్లు కాలనీవాసులకు కూడా తెలవడంతో వారు అనుమానం వ్యక్తం చేశారు. ఆరునెలల క్రితం నుంచి భార్యాభర్తల మధ్య వివాదాలు జరుగుతుండగా, మైసమ్మ తన తల్లిగారి ఇంటికి వెళ్లిపోయింది. మైసమ్మ భర్త వెంకన్న ఆమె వద్దకు వెళ్లి బతిమిలాడి తిరిగి తీసుకువచ్చుకున్నాడు. అయినా వారి కుటుంబంలో పలుమార్లు ఈ విషయంపై వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. బుధవారం సాయంత్రం సమయంలో కూడా మైసమ్మ వెలుగుపల్లి గ్రామానికి చెందిన తన ప్రియుడితో కలిసి వెంకన్నను హత్య చేసేందుకు చర్చించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెంకన్నకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతడి అన్న కుమారుడు ఓర్సు శ్రీను ఫిర్యాదు మేరకు నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన వెంకన్న

శరతులు లేకుండా ప్రభుత్వం

రుణమాఫీ చేయాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ టౌన్, ఆగస్టు 29: కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.2లక్షల రుణమాఫీ అనేది సహోసపేతమైన నిర్ణయమని అన్నారు. తొలత ప్రతి రైతుకూ రూ.2 లక్షలు అని చెప్పిన ప్రభుత్వం తర్వాత రైతు కుటుంబానికి అని మాట మార్చిందని, అది కూడా అందరికీ మాఫీ చేయడం లేదన్నారు. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567 అనేక నిబంధనలు విధించడంతో రైతులు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటి వరకు రూ.22లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా జమ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఏక కాలంలో రూ.2లక్షలు మాఫీ చేస్తామని ప్రకటించారన్నారు. రుణమాఫీ 40శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్నారన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం రుణం తీసుకున్న ప్రతిరైతుకు రుణమాఫీ వర్తింపచేయాలన్నారు. అలాగే రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పలు జిల్లాల్లో క్యాబినేటు సబ్ కమిటీ అభిప్రాయాలు సేకరించిన రైతు పెట్టుబడికి భరోసా నిధులను ఎందుకు విడుదల చేయడంలేదని ప్రశ్నించారు. విధివిధానాలు ఎపుడైనా తయారు చేసుకోవచ్చని వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సివస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బీమా పథకానికి సంబంధించిన ప్రీమియం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తే తగిన సమయంలో రైతులు ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని అన్నారు. ఆందోళనలో ఉన్న రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు 5లక్షల 42 వేల 306 ఉండగా ఇప్పటి వరకు 1,71,781 మంది రైతులకకు రుణమాఫీ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం, సిహెచ్ లక్ష్మీనారాయణ, వీ. వెంకటేశ్వర్లు, ఎండి సలీం, పి. నర్సిరెడ్డి, అవిశెట్టి శంకరయ్య, జిట్టా నగేష్, బొజ్జ చిన్నవెంకులు, ఎం రవినాయక్, కంబాలపల్లి ఆనంద్, నన్నూరి వెంకటరమణారెడ్డి, దండెంపల్లి సత్తయ్య, రొండి శ్రీనివాస్, వెంకన్న, నాంపల్లి చంద్రమౌళి, మల్లం మహేష్, సరోజ, పద్మ, సైదులు, మన్నెం బిక్షం, గోవర్ధన, కుంభం క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు రక్షణ కరువు

● ఎలుకలు, క్రిమికీటకాలతో ఇబ్బందులు ● పట్టించుకోని అధికారులు ● గురుకులాలకు ప్రహరీలు కరువు



ప్రహరిలేని కొమ్మెపల్లి గిరిజన బాలుర గురుకుల పాఠశాల

దేవరకొండ, ఆగస్టు 29: నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్‌లో గురుకుల పాఠశాలల విద్యార్థులకు రక్షణ కరువైంది. పాఠశాలలకు ప్రహరీ లేకపోవడంతో క్రిమికీటకాలు, ఎలుకలు పాఠశాలల్లోకి వచ్చి నిద్రిస్తున్న విద్యార్థులను కరుస్తున్నాయి. దీంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. డిండి మండలంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో జూలై నెలలో 16 మంది విద్యార్థులను ఎలుకలు కరవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ సంఘటన మరువకముందే తాజాగా దేవరకొండ మండలం కొండభీమనపల్లి బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 26న నిద్రిస్తున్న 14మంది విద్యార్థులను ఎలుకలు కరిచాయి. దీంతో విద్యార్థులు భయాందోళన చెందడంతో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది హుటాహుటిన వాహనాల్లో సమీపంలోని తూర్పుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సకాలంలో విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందడంతో విద్యార్థులకు ప్రమాదం తప్పింది. దేవరకొండ మండలం కొమ్మెపల్లి గిరిజన గురుకుల పాఠశాలలో ప్రహరీ లేకపోవడంతో తేళ్లు, పాములు రాత్రివేళలో పాఠశాల ఆవరణంలోకి వస్తున్నాయని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలకు ప్రహరీ మంజూరైనా నిధులు కేటాయించకపోవడంతో పను లు ప్రారంభంకాలేదు. కొండమల్లేపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో సైతం కోతులు, కుక్కల బెడద అధికంగా ఉండడంతో విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రహరీ నిర్మించి రక్షణ కల్పించాలని విద్యార్థులతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పాములు, తేళ్లు వస్తున్నాయి

కొమ్మెపల్లి గిరిజన గురుకుల పాఠశాల ప్రహరిగోడలేకపోవడంతో పాములు, తేళ్లు వస్తున్నాయి. రాత్రివేళలో బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి. ప్రహరిగోడ నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

జయరాం, ఇంటర్ విద్యార్థి కొమ్మెపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల.

తనిఖీచేసి సమస్యలు పరిష్కరిస్తాం

దేవరకొండ డివిజన్‌లోని డిండి, కొండభీమనపల్లి గురుకుల పాఠశాలల్లో ఎలుకలు విద్యార్థులను దాడి చేసిన సంఘటన పునరావృతం కాకుండా చర్యలు చేపడుతాం. విషయాన్ని కలెక్టర్‌తోపాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రక్షణ చర్యలు చేపడుతాం.

● శ్రీరాములు, దేవరకొండ ఆర్డీవో

హామీ మరిచిన అధికారులు

వేములపల్లి, ఆగస్టు 29: ఉన్నతాదికారులు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీ 15రోజులు అవుతున్నా సమస్యలను పరిష్కరించలేదని వేములపల్లి ఆదర్శ పాఠశాల హాస్టల్ విద్యార్థినులు గురువారం తరగతులను బహిష్కరించి ఆందోళన చేశారు. మధ్యాహ్న భోజనాన్ని సైతం చేయకుండా నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల ముగిసిన తర్వాత కూడా ప్రధాన ద్వారం వద్ద కూర్చొని ఉపాధ్యాయులను బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీసీడీవో సరిత, ఎంఈవో బాలాజీనాయక్‌లు తమ హాస్టల్ ప్రాంగణం నుంచి కస్తూర్బా విద్యార్థినిలను ఆగస్టు 15 తర్వాత మరో చోటుకు తరలిస్తామని అప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యను పరిష్కరిస్తామని లిఖిత పూర్వకంగా హామి ఇచ్చి తమ పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం తోనే మరోమారు ఆందోళన చేయాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ జీసీడీవో, ఎంఈవోలు తమ ఆందోళన పట్ల అంటిముట్టనట్లుగా వ్యవహరించడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. సుమారు నెల రోజులుగా చాలిచాలని గదుల్లో తీవ్ర ఇబ్బందుల మధ్య చదువులను కొనసాగించాల్సి వస్తుందని, సరైన వసతులు లేక డైనింగ్ హాల్‌లో తిని డైనింగ్ హాల్‌లోనే పడుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

అర్హులందరికీ పంట రుణాలు మాఫీ చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు ● రెవెన్యూ కార్యాలయాల ఎదుట ధర్నా



పెన్‌పహాడ్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్, ఆగస్టు 29: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల ఎదుట గురువారం ధర్నాలు చేసి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. పెన్‌పహాడ్ మండలంలో కూడా ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వీరబోయిన రవి, చినపంగి నర్సయ్య, నెమ్మాది లక్ష్మి ఉపేందర్, రామలింగయ్య, పుల్లయ్య, వెంకన్న, ఏసు, శ్రీరాములు పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్‌లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శీలం శ్రీను, దుగ్గి బ్రహ్మం, హుస్సేన్, యోనా, మురళి, జేవీఎల్, వీరమల్లు, వెంకటరెడ్డి, వెంకటనారాయణ, సాంబయ్య, వీరస్వామి, నర్సింహాచారి పాల్గొన్నారు.

● నేరేడుచర్లలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, కుంకు తిరుపతయ్య, నీలా రాంమ్మూర్తి, మచ్చ సోమయ్య, అలవాల శ్రీధర్, ఎడ్ల సైదులు, మిర్యాల అంజి తదితరులు పాల్గొన్నారు.

● ఎలాంటి షరతులు లేకుండా రైతుల రుణాలను ఒకేదఫా మాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు అన్నారు. మేళ్లచెర్వు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు, అంజి, బ్రహ్మ, తేజ, నర్సింహారావు, వెంకమ్మ, రాములు పాల్గొన్నారు.

● అర్హులైన రైతులందరికీ పంట రుణాలను మాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జె.నరసింహారావు డిమాండ్ చేశారు. చిలుకూరులో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన తహసీల్దార్ ధ్రువకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాగటి రాములు, రాంబాబు, ఎగ్గడి లింగయ్య, నారసాని వెంకటేశ్వర్లు, కిరణ్, వీరమల్లయ్య, కృష్ణ పాల్గొన్నారు.

● రేషన్ కార్డుతో ముడిపెట్టకుండా రైతులందరికీ పంట రుణాలను మాఫీ చేయాలని రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యపాండునాయక్ కోరారు. మఠంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటు కోటయ్య, పి.రాము. దాట్ల వీరబ్రహ్మాచారి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

● అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం న్యాయం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీను కోరారు. తుంగతుర్తిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ కుంట్లమయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, ముత్తయ్య, సోమయ్య, విష్ణుమూర్తి, ఎంకులు, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

● నూతన్‌కల్ తహసీల్దార్ కారన్లాయం ఎదుట సీపీఎం మండల కార్యదర్శి కందాళ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జ శ్రీను, బత్తుల జనార్ధన్, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.

● అర్వపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, చెరుకు ఏకలక్ష్మి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం సూపరింటెండెంట్ జలందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏల్లంల అవిలయ్య, శిగవెంకన్న, శ్రీను, అబ్బులు, పబ్బతి వెంకన్న, శ్రీకాంత్, బిక్కినేని వెంకటేష్, కృష్ణయ్య, భద్రయ్య, సరోజ, రమావత్ సుధాకర్ పాల్గొన్నారు.

● మద్దిరాలలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోట గోపి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి భాస్కర్, పోలోజు సైదులు, మల్లారెడ్డి, నారాయణ, వీరయ్య, నాగయ్య పాల్గొన్నారు.

● ఎలాంటి షరతులు లేకుండా పంట రుణాలను మాఫీ చేయాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దుంపల మురళీదర్‌రెడ్డి అన్నారు. . గురువారం తిరుమలగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆదర్శ కమ్యూనిస్టు సక్కుబాయమ్మ



సక్కుబాయమ్మకు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కూనంనేని సాంబశివరావు, శ్రీనివాస్‌రెడ్డి

చిలుకూరు, ఆగస్టు 29: ఆదర్శ కమ్యూనిస్టు సక్కుబాయమ్మ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ నాయకుడు దొడ్డా నారాయణరావు సతీమణి సక్కుబాయమ్మ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సక్కుబాయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,పల్లా వెంకట్‌రెడ్డి, భాగం హేమంతరావు, గన్నా చంద్రశేఖర్, పోటు ప్రసాద్, బెజవాడ వెంకటేశ్వర్లు, నెల్లికంటి సత్యం, పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

● సక్కుబాయమ్మ చిత్రపటానికి ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ నాగేంద్రబాబు, బండ్ల కోటయ్య, మండల అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు ఉన్నారు.

బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, ఆగస్టు 29: జానాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. గురువారం నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. జనాభాలో 12శాతం ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించారని, గిరిజనులకు కూడా రాజకీయ రిజర్వేషన్ ఉందని, 56 శాతం ఉన్న బీసీలకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ఆయన ప్రశ్నించారు బీసీలకు ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. బీసీ కుల గణన చేపట్టి, జనాభా ప్రాతిపాదికన చట్టసభల్లో సీట్లు కేటాయించాలని కోరారు. ఆయన వెంట మఠంపల్లి మండల సీపీఐ కార్యదర్శి అమరవరపు పున్నయ్య, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రావుల సత్యం, ఊదర వెంకన్న తదితరులు ఉన్నారు.

మఠంపల్లి తీగల్ చెరువుకు నీటి విడుదల

మఠంపల్లి, ఆగస్టు 29: మఠంపల్లి తీగల్ చెరువుకు సాగర్ నీటి ద్వారా చెరువును నింపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆధూరి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో నీటిని గురువారం విడుదల చేశారు. చెరువు కింద బావులు, బోర్లు ఉన్న రైతులు ఇప్పటికే వరి నాట్లు వేశారని, కానీ ఆయకట్టు రైతులు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నందున మంత్రి ఉత్తమ్ సహకారంతో సాగర్ నీటి ద్వారా చెరువును నింపేందుకు కృషి చేసినట్లు కిషోర్ రెడ్డి తెలిపారు. నీటిని విడుదల చేయడంపై నాయకులు, ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్నె వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, బాషం వీరబాబు పాల్గొన్నారు.

నీరు వృథా.. జనం వ్యథ



పైప్ లైన్ లీకేజీతో గడ్డిపల్లిలో రోడ్డుపై వృథాగా పోతున్న నీరు

గరిడేపల్లి మండల కేంద్దరంలో సూర్యాపేట, మిర్యాలగూడ ప్రధాన రహదారిపై పైప్ లైన్ లీకై 15రోజుల నుంచి నీరు వృథాగా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ గ్రామంలో ప్పటికే సీజనల్ వ్యాధులు ప్రబలాయి. పైప్‌లైన్ లీకేజీతో నీరు కలు షితం అవుతోంది. రోడ్డు కూడా ధ్వంసం అవుతోంది. నీటి ప్రవా హంతో వీధులు బురదమయంగా మారాయి. ఈ లీకేజీ విషయం తమ పరిధిలోకి రాదని మిషన్ భగీరథ అధికారులు, ఇంట్రా అధికారులు చెబుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి లీకేజిని అరికట్టి, నీరు కలుషితం కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

● గరిడేపల్లి

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

మఠంపల్లి, ఆగస్టు 29: మఠంపల్లి మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనకు చేయడానికి వస్తున్న నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజూనాయక్, సీనియర్ నాయకుడు ఆధూరి కిషోర్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న శిలా పలక పనులను కాంగ్రెస్ నాయకులు పరిశీలించి మాట్లాడారు.

తెలుగు భాషను చిన్న చూపు చూడొద్దు



సరస్వతి మాత, గిడుగు రామూర్తి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సభ్యులు

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 29: విదేశీ భాష వ్యామోహంలో తెలుగు భాషను చిన్న చూపు చూడొద్దని మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్, తెలుగు భాష పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ప్రభాకర్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్‌లోని ప్రభుత్వ పాథమిక పాఠశాలలో సరస్వతి మాత, తెలుగు భాష పితామహుడు గిడుగు రాంమూర్తి పంతులు చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశ భాషలన్నింటిలో తెలుగు భాష మదురమైనదని, సుసంపన్నమైనదని, అలాంటి భాషను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉపాధ్యాయుడు గుండా రమేష్, నాగవెల్లి కుమారస్వామి, విద్యార్థులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని ఆర్చిడ్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకటరామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి మాట్లాడుతూ తెలుగు భాషను మర్చిపోవద్దన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, సరిత, కవిత, నాగేశ్వరి, నాగు, ప్రకాశ్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కోదాడ రూరల్, ఆగస్టు 29: ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.అప్పారావు, అడిషనల్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శిరీష అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికలో మాట్లాడార గ్రామాల వారీగా కూలీలకు చెల్లించిన వేతనాలు సక్రమంగా అందినట్లు తెలిపారు. 14వ విడత ఉపాధిహామీ సామాజిక తనిఖీ 16గ్రామపంచాయతీలకు సంబంధించిన పనులకు మొత్తం ఖర్చు వివరాలను తెలిపారు. మస్టర్లలో సంతకాలు లేక నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిని హెచ్చరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీవీ రామచందర్‌రావు, ఎంపీవో పాండురంగన్న, ఏపీవో లింగారెడ్డి, ఈసీ నాగేశ్వరరావు, రాఘవులు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో భోజనశాల ప్రారంభం

నడిగూడెం, ఆగస్టు 29: మండలంలోని సాయి మందిరంలో రూ.23లక్షలతో నిర్మించిన భోజనశాలను గురువారం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. నడిగూడెంతో పాటు అనేక ప్రాంతాలకు చెందిన భక్తులు విరాళాలతో మినీ ఫంక్షన్‌హాల్, భోజనశాలను ప్రత్యేక పూజలతో పూజారి రాజశేఖర్‌శర్మ ప్రారంభించారు.. అనంతరం పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరావు, ఎ.కృష్ణయ్య, మురళీమోహన్‌శర్మ, మహేష్, ఉపేందర్, చిల్లంచర్ల సత్యానారాయణ, కృష్ణమూరి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ జాతర

నేరేడుచర్ల, ఆగస్టు 29: మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో ముత్యాలమ్మ జాతరను గురువారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని పెంచికల్‌దిన్నె ముత్యాలమ్మ గుడి వద్ద బోనం సమర్పించి మొక్కులు చెల్లించుచారు. ముత్యాలమ్మకు చీరలు సమర్పించి, సంప్రదాయరీతిలో మొక్కులు చెల్లించారు. అనంతరం వనభోజన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

కోదాడ టౌన్, ఆగస్టు 29: విద్యార్థులు లక్ష్యంతో చదవాలని గెస్ట్ లెక్చరర్ శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల 56వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకున్న నలుగురికి ప్రిన్సిపాల్‌గా పనిచేసే అవకాశాన్ని కల్పించిన ఘనత కేఆర్‌ఆర్ కళాశాలకే దక్కిందన్నారు. కళాశాల ఏర్పాటుకు భూమిని ఇచ్చిన కొండపల్లి రాఘవమ్మ రంగారావ దంపతులను వెంకటేశ్వర్లు సన్మానించారు. అదేవిధంగా తెలుగుబాషా దినోత్సవం సందర్భంగా 'తెలుగు.. మన వెలుగు' అని ప్రజల భాషకు పట్టం కట్టిన వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశర్మ కనకారావు, సత్యవాణి, శ్రీదేవి, కుమారి, ఏపీ రెడ్డి శ్రీనివాసరాజు, సైదులు పాల్గొన్నారు

'అసత్య ప్రచారాలను మల్లయ్యయాదవ్ మానుకోవాలి'

కోదాడ టౌన్, ఆగస్టు 29: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అసత్య ప్రచారాలను మానుకోవాలని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్నేని బాబు అన్నారు. గురువారం కోదాడలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమానికి పనిచేస్తున్న ఉత్తమ్ దంపతులపై మల్లయ్యయాదవ్ ఇష్టానుసారం మాట్లాడటం తగదన్నారు. ఈ కార్యక్రమంలో చందు నాగేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, కౌన్సిలర్ ఎండీ ఫాతిమా, ఖాజా నెమ్మాది దేవమణి, పారా వెంకటేశ్వర్లు, మైలారపు శెట్టి భాస్కర్, కందరబోయిన పెదవేలాద్రి, పసుపులేటి నరసింహారావు, సుంకరర నాగయ్య, లైటింగ్ ప్రసాద్, ముస్తాఫా, చింతపండు నరసింహారావు, చందు సత్యం, వేమూరి విద్యాసాగర్ పాల్గొన్నారు.

విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి



వెంపటి పాఠశాలతో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సామేలు

తుంగతుర్తి, ఆగస్టు 29: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండలంలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో పానుగంటి సుమతీదేవి స్మారకార్థం, దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులను చదువుతోపాటు, క్రీడల్లో ప్రోత్సహిస్తే శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందనాన్నారు. విద్యార్థుల నుంచి ఎమ్మెల్యే గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయజెండా ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బోయిని లింగయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, దాయం విక్రం రెడ్డి, ఝాన్సి, దొంగరి గోవర్ధన్, నల్లు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వైద్యుడు, సిబ్బంది లేనందున ఎమ్మెల్యే ఆగ్రహం

అర్వపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో వైద్యుడితో పాటు సిబ్బంది లేనందున ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే డీఎంహెచ్‌వోకు ఫోన్ చేసి అందుబాటులోలేని సంబందిత వైద్యుడు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. కుక్క, కోతులు గాయపరిస్తే ప్రజలకు అందుబాటులో వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలన్నారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

షీటీమ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి



షీ-టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పక్కన ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

కోదాడ రూరల్, ఆగస్టు 29: షీటీమ్స్ పై ప్రజల్లో పోలీసులు సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి. ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. గురువారం పట్టణంలో కోదాడ సబ్ డివిజన్ స్థాయి పోలీస్ షీ-టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మహిళలకు భద్రత కల్పించడానికి షీ-టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం శుభపరిణామమన్నారు. ఈవ్ టీజింగ్‌ను పోలీసులు అణచివేసి, మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలన్నార్లు. ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట కేంద్రంగా షీ-టీమ్స్ పనిచేస్తున్నాయన్నారు. మెరుగైన భద్రత కల్పించడం, ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్‌లో కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. మహిళలు ధైర్యంగా సెల్ నెం. 8712686056, డయల్ 100కు పిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మునిసిపల్ చైర్మన్ ప్రమీల, కోదాడ డీఎస్పీ, శ్రీధర్‌రెడ్డి, సీఐలు రజితరెడ్డి, రాము, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

● కోదాడ మండలంలోని కాపుగల్లు, గుడిబండ గ్రామాల్లో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. గుడిబండలో ఎమ్మెల్యే పద్మావతి బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. గ్రామాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలికార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, నరోత్తంరెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు. కాపుగల్లులో బోనాల ఉత్సవంలో సింగిల్ విండో చైరన్ నంబూరి సూర్యం, మాజీ సర్పంచ్‌లు తొండపు సతీష్, కాసాని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక మహాసభలను విజయవంతం చేయాలి

సూర్యాపేటఅర్బన్, భానుపురి, ఆగస్టు 29: జిల్లా కేంద్రంలోని బ్రహ్మణ కల్యాణమండపంలో ఈనెల 31వతేదీన నిర్వహించే జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గోళ్లమూడి రమేష్‌బాబు గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బి.శ్రీనివాసరాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆసంఘ కార్యాలయంలో మహాసభ కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ రాంచంద్రయ్య, వల్లపట్ల దయానంద్, మారం నారాయణరెడ్డి, యాదగిరి, సురేష్‌కుమార్, గోపయ్య, జానయ్య పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పెన్‌పహాడ్: సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పెరిక రవిందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అనాజిపురం మోడల్ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేటి యువత ఇంటర్‌నెట్‌ను జాగ్రత్తగా వాడుకోవాలని, ఎలాంటి ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు తెలుపవద్దన్నారు. వాహనాలను అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం నిర్వహించిన ఆటపాటలను విద్యార్థులు తిలకించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సలీం, హెడ్ కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణచారి పాల్గొన్నారు.

గేదె ఒకే ఈతలో రెండు దూడలు

హుజూర్‌నగర్: మండల పరిధిలోని అమరవరం గ్రామంలో గురువారం జిట్టబోయిన పెద్దవెంకన్న అనే రైతుకు సంబంధించిన గేదె ఒకే ఈతలో రెండు లేగదూడలకు జన్మనిచ్చింది. గతంలో ఈ గేదె ఒక ఈతలో ఒక దూడకు మాత్రమే జన్మనివ్వగా రెండో ఈతలో రెండు దూడలకు జన్మనివ్వడం గమనార్హం. రెండు దూడలు కూడా ఆరోగ్యంగా ఉన్నాయని మండల పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

బూరుగడ్డ దేవాలయంలో ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్: బహుళ ఏకాదశి సందర్భంగా గురువారం మండలంలోని బూరుగడ్డలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మణ్‌రావు, హరీష్‌కుమార్, ప్రదీప్, పులిపాటి వెంకటేశ్వర్లు, సుజాత, స్నేహ, అఖిల, ఉమ, మహేష్, సాయినాథ్, అన్నపూర్ణ, లింగబాబు, సత్యవతి, రాజేశ్వరి, కిరణ్‌గౌడ్, రమేష్ పాల్గొన్నారు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నేరేడుచర్ల: సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పున్నా నాగిని కోరారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తమ్ పద్మావతినగర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరాలతో బాధపడుతున్నవారిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఏఎన్ఎం రేణుక, ఆశా కార్యకర్తలు తులసీ, రజితలు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో నాయకులు వాసా కరుణాకర్, సయ్యద్ హుస్సేన్, వినయ్, మరియమ్మ, సత్తెమ్మ, మాలాంబి, ఫాతిమా, మల్లీశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

హుజూర్‌నగర్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని హెచ్ఎం లతీఫ్ కోరారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో పీడీ జనార్దన్‌రెడ్డి, కమల, శైలజ, జయప్రద, శ్రీజ, విజయలక్ష్మీ, గ్రేస్‌మేరీ, కరుణ, జానీబేగం పాల్గొన్నారు.

కమనీయం లక్ష్మీనరసింహుని కల్యాణం

మఠంపల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహుని క్షేత్రంలో గురువారం శ్రీరాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహుని నిత్యాకల్యాణాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్, పాల్గొన్నారు

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

మఠంపల్లి: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని మండల అభివృద్ధి అధికారి పానుగోతు ఛత్రునాయక్ అన్నారు. మండల కేంద్రంలో అండర్-14, అండర్-17 బాలురకు నిర్వహించిన పోటీలను వినోద్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేషిరెడ్డి, మౌలాన, వెంకటేశ్వర్లు, పీఈటీలు సీతారాంరెడ్డి, మైసయ్య, వెంకటేశ్వరావు, ఉపేందర్ పాల్గొన్నారు.

రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ

కోదాడ రూరల్: మండలంలో వచ్చే నెల 11 వరకు రుణమాఫీకి సంబంధించి రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం కొనసాగుతుందని మండల వ్యవసాయాధికారి పాలెం రజనీ తెలిపారు. 28న చిమిర్యాల, 29 కాపుగల్లు, 30 గుడిబండ, 31 కోదాడ, సెప్టెంబర్ 2 తమ్మరబండపాలెం, 3 తొగర్రాయి, 4 గణపవరం, 5 యర్రారం, 6 కొమరబండ, 9 కూచిపూడి, 10 రెడ్లకుంట, 11 దోరకుంట గ్రామాలకు వ్యవసాయ శాఖ అధికారులు వస్తారని తెలిపారు. రైతులు, వారి కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండాలని తెలియజేశారు.

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

నడిగూడెం: పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ బోలిశెట్టి కృష్ణయ్య అన్నారు. మండలంలోని శ్రీరంగాపురంలో గురువారం పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలోనే బీజేపీ అతిపెద్ద పార్టీ అని, అదేస్థాయిలో సభ్యత్వాలు కలిగి ఉన్న ఏకైక పార్టీ అని అన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో అన్నివర్గాలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత బీజేపీదే అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దున్న సతీష్, కింటు, లతీఫ్, శోభరాణి, నాగరాజు, బాలకృష్ణ, వీరన్న, గురవయ్య పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవం

నడిగూడెం: జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం నడిగూడెం గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో విద్యార్థులు ప్రతిభ చూపాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నడిగూడెం: మండలంలోని రత్నవరం, తెల్లబెల్లిలో గురువారం రుణమాఫీ కానీ రైతులను నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండల వ్యాప్తంగా 916మంది రైతులు రుణమాఫీ కోసం ధ్రువీకరణ పత్రాలు అందజేయాల్సి ఉందని ఏవో దేవప్రసాద్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభల ద్వారా సెప్టెంబరు ఐదో తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున రుణమాఫీ కానీ రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పిచ్చయ్య, మౌనిక, రేణుక, రైతులు పాల్గొన్నారు.

వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా విద్యాసాగర్

అర్వపల్లి: అర్వపల్లి వర్తక, వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా చిల్లంచర్ల విద్యాసాగర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం అర్వపల్లి శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో వర్తక సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షుడిగా కొప్పోజు సతీష్ తదితరులను ఎన్నుకున్నారు.

మద్దిరాలలో హైడ్రాను ఏర్పాటు చేయాలి

మద్దిరాల: మద్దిరాల మండలంలో కూడా హైడ్రాను ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మద్దిరాల, పోలుమల్ల, గోరెంట్ల గ్రామాల్లో కొందరు చెరువులు, కుంటలను ఆక్రమించుకున్నారని, హైడ్రా ఏర్పాటుతో ఆ భూములను కాపాడాలన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

నూతన్‌కల్: ఈ నెల 31న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రగతిశీల మహిళా సంఘం 7వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సుజాత కోరారు. మండలకేంద్రంలో మహాసభల పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆమని, కావ్య, వెంకటమ్మ, పుష్ప, బిందు, యశోద పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

నూతన్‌కల్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారి ఎం.బాలు అధికారులను కోరారు. గురువారం మండలకేంద్రంతో పాటు తాళ్లసింగారం, బక్కహేమ్లతండా గ్రామాల్లో పాఠశాలలు, ఆరోగ్య సబ్ సెంటర్లు, వీధులను పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆయనవెంట ఎంపీడీవో సునీత, ఎంఈవో రాములు, ఎంపివో శశికళ, కార్యదర్శులు ఉన్నారు.

వరినారు మడిపై గడ్డిమందు పిచికారీ

చిలుకూరు: మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రైతు కొండా చిన్నవీరభద్రయ్యకు చెందిన వరినారు మడిలో బుధవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డిమందు పిచికారీ చేశారు. దీంతో నారుమడి పూర్తిగా ఎండిపోయిందని, తమ నారుమడిని నష్టపర్చిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

మద్దిరాల: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి కోరారు. మండలంలోని తూర్పుతండాలో వీధులను పరిశీలించి మాట్లాడారు. గ్రామపంచాయితీ సిబ్బంది గ్రామాల్లో మురుగు కాల్వలను శుభ్రం చేయాలన్నారు. జ్వరాలు ప్రబలుతున్నందున దోమలను నివారించాలన్నారు. ఆయనవెంట కార్యదర్శి తేజస్వి ఉన్నారు.